# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 224 | వరంగల్ | శుక్రవారం, 29 మే 2026 | పేజీలు : 02




మెగా జాబ్ మేళా ఏర్పాట్లు పూర్తి 2




## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మదార్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో నిర్వహించ తలపెట్టిన జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదార్ కోరారు. మారుమూల ప్రాంతంలో నిరుద్యోగ యువకులకు మంచి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డిల పర్యవేక్షణలో ఈ జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. సుమారు 30 వరకు ఎం.ఎన్.సి కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగార్థులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఐటీ, ఫైనాన్స్, మ్యానుఫ్యాక్చరింగ్, హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, బిపిఓ తదితర రంగాలకు చెందిన కంపెనీలు వస్తున్నాయని పేర్కొన్నారు. పదో తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదువుకున్న వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చును తెలిపారు. స్థానిక శ్రీ సోమేశ్వర ఆలయ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందన్నారు. స్థానిక పాలకుర్తి నియోజకవర్గం నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మదార్ విజ్ఞప్తి చేశారు.

## దళిత రత్నా ఏనుగుల వేలంగినికి సన్మానం




**పాలకుర్తి వాణి, నర్మెట్ట :** మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేస్తూ సామాజిక సేవలో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతూ దళిత రత్నా అవార్డును అందుకున్న నర్మెట్ట కు చెందిన ఏనుగుల వేలంగిని ని నర్మెట్ట సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ శాలువా పూలమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.. వేలాంగిణి గత 15 ఏళ్లుగా సమాజ సేవకు అంకితమై పనిచేస్తున్నారని కొనియాడారు. మహనీయుల ఆశయాలను నిజం చేసేందుకు వారు పడుతున్న తపన, చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. ఉపసర్పంచ్ కోలేపాక స్వామి మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే వేలాంగిణి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ,కొలిపాక యాదగిరి, నిమ్మకంటి బాపురాజు, చెప్యాల విజయ్, కొంపెల్లి సురేష్, మానేపల్లి వినయ్, గుండె రాజు , గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలాంగిణి కి అభినందనలు తెలియజేశారు.



## జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపంలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి దగ్గరుండి పరిశీలించారు. జాబ్ మేళాకు హాజరుకానున్న నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులకు నమోదు ప్రక్రియ, కంపెనీల స్టాల్స్, ఇంటర్వ్యూ హాల్స్, తాగునీరు, కూర్చునే సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ మెగా జాబ్ మేళా ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341